737) సాళంగం / కాపీ

ప|| ఇదివో సుద్దులు యీరేపల్లెను | కదిసి యిందరివీ గైకొనవయ్యా ||

చ|| పలచనిరెప్పల పగటులు నెరపుచు | సొలసి నిన్నొకతె చూచెనటా |
తళుకులగోళ్ళ దండె మీటి యదె | పలికి నిన్నొకతె పాడెనటా ||

చ|| చనవులు నెరపుచు సన్న సేయుచును | ననుపున నొక్కతె నవ్వెనటా |
చెనకి యొకతె యదె చిగురుగేదగుల | వెనకనుండి నిను వేసెనటా ||

చ|| అదన నీవు నన్నలమిపట్టగా | కొదలి యొకతె గని గొణగెనటా |
యెదురనె శ్రీవేంకటేశ యొకతె నీ | చెదరినయలకలు చెరిగెనటా ||